


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం
25-11-2023
పేజీలు7

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


## సింహగిరిపై చిలుకు ద్వాదశి వేడుకలు

### శాస్త్రోక్తంగా నిర్వహణ

### హరినామస్మరణతో పులకించిన ఆలయం




**సింహాచలం, నవంబర్ 24, మేజర్‌న్యూస్ :**భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం చిలుకు ద్వాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింహాద్రినాథుడి ప్రతినిధిగా గోవిందరాజుస్వామిని, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను సర్ణాభరణాలతో అందంగా అలంకరించారు. వేద మంత్రోశ్చరణలు, మృదు మధుర మంగళవాయిద్యాల నడుమ ఆలయ ఆస్థాన మండపంలో ఆశీనులను చేశారు. అనంతరం విశ్వక్సేన, పుణ్యాహవచనం పూర్తి చేశారు. ఆపై చెరుకు, బెల్లం, నువ్వులుతో చిమ్మిడి తయారు చేశారు. తదుపరి స్వామికి నైవేద్యం సమర్పించారు. మంగళహారతులుతో స్వామికి శాస్త్రోక్తంగా వివిధ రకాల పూజాది కార్యక్రమాలు పూర్తి చేశారు. ఆ తరువాత ఆరాధన గావించారు. అనంతరం ఉత్తాన ఏకాదశి నుంచి భక్తులకు దర్శనమిస్తారన్నారు. అనకాపల్లికి చెందిన ఆడారి కుటుంబీకులు కైంకర్యాలకు అవసరమైన పూజా సామాగ్రిని సాంప్రదాయం ప్రకారం అందజేశారు. ఆలయ ఇవో ఎస్. శ్రీనివాసమూర్తి దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు మిగతా 2లో

## ప్రజల వద్దకే వైద్యం అదే జగన్ ధ్యేయం

### -చెన్నాపురంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

### -ప్రారంభించిన వైయస్సార్సీపి సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ



**నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం చెన్నాపురం గ్రామంలో రూ.21 లక్షలుతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రాన్ని ప్రారంభించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ ఆరోగ్యానందించాలని ప్రధాన ధ్యేయంతో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూపొందించారని, అందరి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతో రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమముతో ప్రభుత్వ వైద్యులను ఇంటింటికి పంపి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మిగతా 2లో

# ఈ డబ్బు మీ బాధలు తీరుస్తుందని నమ్మను..

### సాటి మనిషికి కష్టం మేమున్నామని బాధ్యతగా ఉంటా

### బాధితులకు చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో జనసేనాని పవన్ కళ్యాణ్





**విశాఖపట్నం,నవంబర్ 24, మేజర్‌న్యూస్ :** 'విశాఖ షిఫింగ్ హార్బర్‌లో బోట్లు దగ్ధం అయిన వార్త తెలియగానే చాలా బాధ కలిగించింది.. నేను ఎప్పుడూ సహాయం చేసిన అది మీ భాధలు తీరుస్తుందని నమ్మను...ప్రజలకు కష్టాల్లో ఉంటే జనసేన పవన్ కళ్యాణ్, జనసైనికులు, వీర మహిళలు ఉన్నారని నమ్ముతాను.. సాటి మనిషికి కష్టం వస్తే మేము ఉన్నామని బాధ్యతగా నిలబడతామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన హార్బర్‌లోని బోట్లు దగ్ధం అయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హార్బర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాధితులకు రూ. 50 వేల చొప్పున 49 మందికి చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ మిగతా 2లో

## చంద్రబాబు తోనే రాష్ట్ర సుస్థిర ప్రగతి సాధ్యం

### -రాష్ట్ర ప్రగతికి టిడిపికి పట్టంకట్టండి

### -బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీలో బోనాల విజయ్ చంద్ర పిలుపు

**పార్వతీపురం, నవంబర్ 24,మేజర్‌న్యూస్:** చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యపడు తుందని ఆయన విజన్ సంక్షేమము అభివృద్ధికి దోహదపడతాయని పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఓనర్ విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన రహదారిలో బాబు శృతి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెదేపా నాయకులతో కలిసి చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా షాపు షాపుకు వెళ్లి అధికారం వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాలను అరాచకాలను దుయ్యబట్టు రానున్నాయి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావలసిన అవసరాన్ని తెలియజేస్తూ ప్రజలను అవగాహన కల్పించారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు దగాపడ్డాయని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటూ పేదల ఆర్థిక స్థితిగతులను దిగజాయని నేడు సామాన్యుడు మార్కెట్కి వెళితే ఏమీ కొనలేని స్థితిలో ఉన్నామని అన్నారు. ఒక్క అవకాశం పేరిట అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రెడ్డి తన విధ్వంసక రాజకీయ కక్ష సాధింపుల చర్యలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదాన నడాలంటే చంద్రబాబు నాయుడు ను సీఎంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. చంద్రబాబు ముందు చూపుతోను రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు వైసీపీ పాలనలో పోలవరం పడకేసిందని రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిందని విద్యా వైద్యము రోడ్లు పరిస్థితులు అద్వానంగా తయారయ్యాయని సంక్షేమ పథకాల పేరుట లక్షల కోట్లు అధికార పార్టీ నాయకులు వెంకటేశ్ ఉన్నారని ప్రజలు చేతికి వచ్చింది అరకుర మాత్రమేనని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రతి మనిషి పై సగటున లక్ష రూపాయలు అప్పు మిగిలిన తప్ప మరి ఇంకేమీ చేయలేదని ఆరోపించారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేనల అభ్యర్థికి మద్దతు తెలిపి రాష్ట్రంలో ఆయా పార్టీల ఏక నాయకత్వాన్ని ఆమోదం తెలపాలని పిలుపునిచ్చారు ఇంటికి కరపత్రాలు పంచి తెలుగుదేశం పాలనలో వస్తే మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని పథకాలు పేదలకు దరిచేరుతాయని తద్వారా వారి భవిష్యత్తు బాగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపు వెంకట్ నాయుడు మజ్జి వెంకటేష్, రవికుమార్ మాజీ సర్పంచ్ సభ్యులు గురజాన కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్ భారీ అవినీతి

### -నిలదీసినందుకు రోలర్ స్కేటర్స్ సస్పెన్షన్

**గాజువాక, నవంబర్ 24,మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్ రోలర్ స్కేటింగ్ లో కోచ్ , సెలక్టర్ వలన రోలర్ స్కేటర్స్ తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. సెలక్టర్లు, కోచ్ సంవత్సరాల తరబడి రోలర్ స్కేటింగ్లో ఉంటున్న వారిని గుర్తించకపోవడంపై నేషనల్, స్టేట్ కమిటీకి రోలర్ స్కేటర్స్ కోచ్ , సెలక్టర్ ల మీద ఫిర్యాదు చేయడంతో రోలర్ స్కేటర్స్ సస్పెండ్ కోచ్ సెలక్టర్ల వలన ఇబ్బందులు పడిన సైలేందర్ సింగ్ , సురభి సింగ్ , గాదిరాజు కీర్తి, గాదిరాజు అజయ్ కుమార్ వర్మ రోలర్ స్కేటర్స్ మీడియా ముందుకు వచ్చి తమ గోడిని వెళ్లబుచ్చుకున్నారు.పదేళ్ళుగా స్కేటింగ్ లో తర్ఫీద్ పొంది జిల్లా, రాష్ట్ర, జాతీయ స్దాయిలో మిగతా 2లో



## వైజాగ్ మీకు ఏం అన్యాయం చేసింది?

### ఇక్కడికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ఎందుకు వద్దంటున్నారు?

### అమరావతిలో మీ భూముల విలువలు పడిపోతాయనేగా?

### : టీడీపీ, ఎల్లో మీడియాకు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్న

**విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్ :** విశాఖ మహా నగరం మీకు ఏం అన్యాయం చేసిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ రాష్ట్రంలో లేదా...ఈ ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా...ఈ ప్రాంతంపై ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారు...గ్రాఫిక్స్‌లో చూపిన అమరావతిలోనే ప్రభుత్వం ఉండాలా... అంటూ ఆయన టీడీపీ ఎల్లో మీడియాను మిగతా 2లో



## క్షేత్రస్థాయిలో సమస్యలను తెలపండి

### -జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి

**అనకాపల్లి, నవంబర్ 24, మేజర్ న్యూస్:** పౌరసరఫరాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తేవాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి విజిలెన్స్ సంఘ సభ్యుల ను కోరారు. శు క్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ (ఆహార సలహా) సంఘ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో కొత్తగా నియమింపబడిన సంఘ సభ్యులను అభినందించారు. జిల్లాలో పౌరసరఫరాలు, గ్యాస్ పెట్రోలు, రేషన్ కార్డులు, సిని మా హాళ్ళు మొదలైన వాటిలో



వినియోగదారు లుకు ఎదురయ్యే సమస్యల గురించి వీలైతే వాటి పరిష్కార మార్గాల గురించి సమావేశంలో చెప్పాలన్నారు. సభ్యుల అభిప్రాయాలను బట్టి తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పౌర సరఫరాల గూర్చిన విధి విధానాల పట్ల అవగాహన కలిగించుకోవాలన్నారు. సభ్యులు మాట్లాడుతూ వంటగ్యాస్ సరఫరా సక్రమంగా లేదని, మార్కెట్లో సరుకులు అధిక ధరలకు అమ్ముతున్నారని, సినిమా హాళ్ళలో పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారని, వికలాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న డీలర్ పోస్టులను భర్తీ చేయాలని, ఆదిమ గిరిజన తెగలు(పి.టి.జి) వారికి ఉచిత రేషన్ అందడం లేదని, తూనిక యంత్రాలను సకాలంలో తనిఖీ చేయట్లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జీవో ఎంఎస్ నెంబర్ 35 సి ఎ ఎఫ్ అండ్ సి ఎస్ తేదీ 17- 9- 2007 ప్రకారం మునగపాక మండలం టి.సిరసపల్లి గ్రామం పరిధిలోని షాపు నెం.0334518 నందు 918 కార్డులు ఉన్నవి గాన ప్రభుత్వ నిబంధనల ప్రకారం విభజనకు ప్రతిపాదించగా సభలో అందరూ మిగతా 2లో

## బీసీలు రాజ్యాధికారం సాధించాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

**విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్ :**బీసీ గణన జరగాలి అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన్ కేంద్రంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యనమల మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎక్కువ మంది బీసీలు 139 కులాలు ఉన్నాయన్నారు. వారిలో చాలా కులాలు వృత్తి మీద ఆధారపడినవే ఉన్నాయన్నారు. బీసీలకు రాజకీయ శక్తి కావాలని బీసీల్లో ఐక్యత అవసరమన్నారు. బిసిలకు పొలిటికల్ రిజర్వేషన్, చట్ట సభలో రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు. అందుకే బిసి జనగణన జరగాలన్నారు. టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే సెన్సెస్ నిర్వహిస్తామని



చెప్పారు. ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉంటే ప్రజలకే నష్టం వచ్చే బడ్జెట్ లో బీసీ లకు ఎక్కువ కేటాయింపులు ఉండడానికే బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. విశాఖ కి రాజధాని తెస్తున్నామని చెప్పి వైజాగ్ లో భూములు దోచేస్తున్నారు అని అన్నారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో బీసీ నేత కేంద్ర మంత్రి మిగతా 2లో

### మహిళలపై జరిగే దాడుల్లో

## నిందితులు కఠినంగా శిక్షింపబడాలి

### నేర సమీక్షా సమావేశంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక,

**విజయనగరం క్రైమ్, నవంబర్ 24, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం. దీపి కన వంబరు 24న జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీఎం.దీపిక మాట్లాడుతూ - మహిళలపై జరిగే దాడుల్లో నమోదైన కేసుల్లో నిందితులు కఠినంగా శిక్షింపబడాలన్నారు .ఇందుకు గాను ఆయా కేసుల్లో దర్యాప్తును క్షుణ్ణంగా చేయాలని, సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సేకరించాలని,దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాలను



ప్రాధాన్యత కేసులజాబితాలో చేర్చి, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తయి, నిందితులు కఠినంగా శిక్షింప బడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసుల దర్యాప్తు ప్రగతిని సి.సి.టి.ఎన్.ఎస్. (క్రైం అండ్ క్రిమినల్‌ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్) పోర్టల్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. చైన్ స్నాచింగ్ చోరీలుజర గకుండా చర్యలు చేపట్టాలని, రాత్రి పెట్రోలింగు, గస్తీ ని ముమ్మరం చేయాలని, ఏ.టి.ఎం. కేంద్రాలను తరుచూతనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. చైన్ స్నాచింగ్స్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను మిగతా 2లో

# ఈ డబ్బు మీ బాధలు తీరుస్తుందని నమ్మను..!

(మొదటి పేజీ తరువాయి)

మత్స్యకారులతో అధినేత కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడానికి ఎవరైనా ఉన్నారు అనే భావన బ్రతికిస్తుంది..ఆ భావన ప్రజలకు జనసేన ఇస్తుంది అని నమ్ముతానన్నారు. ఎన్ని కోట్లు కౌలు రైతులకు ఇచ్చినా, ఇప్పుడు 30లక్షలకు పైగా బోటు దగ్ధం బాధితులకు ఇచ్చినా ఇది మిమ్మల్ని ఆదుకోవడానికి ఉన్నారు అనే భరోసా ఇవ్వడానికి మాత్రమేనని చెప్పారు. ఈ సాయం మీ కష్టాలను పూర్తిగా తీర్చక పోయినా భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. మత్స్యకారులను తాను ఏ రోజు ఓటు బ్యాంక్‌తో ఆలోచించలేదు.. కష్టాల్లో తమ వెంట నిలబడతానని చెప్పడం కోసం వచ్చానని తెలిపారు. సుమారుగా 25 కోట్ల మేర నష్టం జరిగిందని, పరిమితి వలన న్యాయం చేయలేకపోతున్నానని, ప్రతి మత్స్యకారుడికీ అండగా ఉంటానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఖండ బలం, గుండె బలం ఉండాలో మత్స్యకారుని చూసే నేర్చుకోవాలన్నారు. గత కొంతకాలంగా చీకటి గ్యాంగ్స్ ఎక్కువయ్యాయని, మత్స్యకారులను భయపెడుతున్నారని విమర్శించారు. వైసీపీ వలన రౌడీ మూకల రాజ్యమేలుతున్నాయి. నాలుగు నెలలు భరిద్దాం.. విశాఖలో భద్రతతో కూడిన హార్బర్ ని తీసుకొచ్చే బాధ్యత జనసేన తీసుకుంటుంది. వైసీపీని ఎదుర్కోవాలంటే బలం కావాలి. అవకాశాల్ని, వదులుకోకూడదని, టీడీపీతో కలిసి వెళుతున్నా. వైసీపీ వస్తే మళ్ళీ ఇలాంటి పరిస్థితులు వస్తాయి. ఈ పారితోషకాలు కూడా రావని ఉద్దేశంతోనే, ప్రకటించాను. ఇది మీకు సరిపోకపోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ఇస్తూ, ఎందుకు ప్రభుత్వాల దగ్గర దేహి అనాలి. గుజరాత్, కేరళ తరహాలో మన జట్టిలు మనమే నిర్మించుకుందాం. సాగర్ మాల కింద 150 కోట్లు కేటాయిస్తే ఇప్పటికీ లైట్లు వెలిగించలేకపోయారు. "వైసీపీ





కావాలా వద్దా మీరే నిర్ణయించుకోండి. మత్స్యకార ప్రాజెక్టులు కేంద్రం ఇస్తుంది. అది ఎక్కడ దాకా వచ్చే మీరే ప్రభుత్వాన్ని అడగండి. ఎప్పుడు విశాఖ వద్దామన్న, ఆంధ్రాలో అడుగుపెడదామంటే, ఏదో ఒక అడ్డంకులు. ఆంధ్రా ఇంటెలిజెంట్ చీఫ్ ఆంధ్రా వస్తున్న ఫ్లైట్ ని బెదిరించి పంపించారు. రూ. 400 కోట్లు పెడితే జట్టి పూర్తవుతుంది. రూ. 451 కోట్లు రుషికొండ మీద పెట్టారు. జగన్ విలాసాలకు పెట్టకుండా, జట్టికి పెడితే 10,000 కుటుంబాలు బాగుపడేవి. పాలన కావాలంటే అక్కడ నుంచి అయినా చేయొచ్చు. మత్స్యకారుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తు చేస్తా. ఇంతకాలం అందరినీ నమ్మారు. ఒక దశాబ్దం పాటు మమ్మల్ని నమ్మండి తప్పు జరగనివ్వను. సంపద వెనకబడిన కులాలకు రావాలి. జనసేన సోషలిస్ట్ సోషలిజం నమ్మే పార్టీ. జనసేన, టీడీపీ ప్రభుత్వం రాబోతుంది. భవిష్యత్తు మనది. భవిష్యత్తు మీది దానికి జనసేన ముందుంటుంది." అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, పంచకర్ల రమేష్ బాబు, కందుల నాగరాజు, పీతల మూర్తి యాదవ్, కోన తాతారావు, కె. రూప, పసుపులేటి ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**పవన్ రాకకు అన్నీ అడ్డంకులే....!**

ఎట్టకేలకు పవన్ మరో విమానంలో హైదరాబాద్ నుంచి బయల్దేరి విశాఖ చేరుకున్నారు. విశాఖ ఎయిర్ పోర్టు వద్ద ఆయనకు జనసేన నేతలు పంచకర్ల రమేష్ బాబు, కందుల నాగరాజు, టీడీపీ నేతలు గండి బాబ్జీ, బుద్దా నాగజగదీశ్వరరావు నేతృత్వంలో జనసేన పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. అనంతరం, పవన్ నేరుగా విశాఖ ఫిషింగ్ హార్బర్ కు బయల్దేరారు. అక్కడ అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన వారికి రూ.50 వేల చొప్పున సాయం అందించనున్నారు. పవన్ రాకతో విశాఖ జనసైనికుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది.

# 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే'..

## బురుజుపేట సచివాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

మహారాణిపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్: సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 'సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ', 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే ' ప్రచార కార్యక్రమం గురువారం సాయంత్రం 1086192 బురుజుపేట సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బురుజుపేట జంక్షన్‌లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేతులమీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వాసుపల్లి.. సీఎం జగన్ గారు నాలుగేళ్ల పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పథకాల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, క్లస్టర్ ఇన్‌చార్జ్ సనపల రవీంద్ర, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్టీ బెహరా వెంకటరత్నం, ఎంబర్‌మన్నారు ఆలయ ఛైర్మన్ టేకి ప్రసాద్, టిఎల్‌ఎఫ్ సెక్రటరీ రమణమ్మ, జీవీఎంసీ జోనల్ కమిషనర్-4 శివప్రసాద్, సచివాలయం కన్వీనర్స్,



గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

సహపంక్తి భోజనం

1086192 బురుజుపేట సచివాలయం ఆవరణంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సహకారంతో సహపంక్తి భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల్లి సింహాచలం, క్లస్టర్ ఇంచార్జ సనపల రవీంద్ర, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్టీ బెహరా వెంకటరత్నం, వైఎస్సార్సీపీ నాయకులు జయలక్ష్మి, గనగళ్ళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంతపాలెంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ



ఆరిలోవ, నవంబర్ 24, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 12 వార్డు, పి. ఎస్ నెంబర్ 5,7,54, సంతపాలెం ప్రాంతంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం వార్డు ఇంఛార్జి ఒమ్మి అప్పలరాజు అధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వివరాలు అడిగి నమోదు చేసి, ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చే పదకాలు గురించి వివరించి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పాలారావు, వార్డు సెక్రటరీ పోతిన భరత్, బి. ఎల్. ఏ నంబారు గోపి,దుక్క చంటీ,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సింహగిరిపై చిలుకు ద్వాదశి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

గంట్ల శ్రీనుబాబు, దినేష్ రాజులు స్వామి సేవల్లో పాల్గొన్నారు. అనంతరం బేడా తిరువీధి ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆస్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ చిలుకు ద్వాదశి ఉత్సవ విశిష్టతను భక్తులకు తెలియజేశారు. పురాన ఇతిహాస కథనాలు ప్రకారం ఏడాదికి 24 ఏకాదశి పర్వదినాలు ఉండగా అందులో 12 అత్యంత ముఖ్యమైనవిగా పేర్కొన్నారు. అందులో శయన ఏకాదశి నుంచి ఉత్తాన ఏకాదశి వరకు భక్తులకు దర్శనమీయరని ఈ సందర్భంలో జగత్తును ఏ విధంగా రక్షించాలన్నది స్వామి ఆలోచన గావిస్తారన్నారు. ఈ కాలాన్నే చాతుర్మాస్య దీక్షలుగా పరిగణిస్తూ అనేక మంది తపస్సు, జపాలు ఆచరిస్తారన్నారు. అంతేకాకుండా మరో వృత్తాంతాన్ని వివరిస్తూ ప్రతీ ఒక్కరూ తమ కర్మను అనుసరించి ఎవరు చేయాల్సిన పనులు వారు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు కరి సీతారామాచార్యులు, ఉప ప్రధానార్చకులు, వేదపండితులు, పారాయణదారులు పాల్గొన్నారు. సింహగిరిపై గాజువాక ప్రాంతానికి చెందిన చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్యాలు విశేషంగా అలరించాయి.

## ప్రజల వద్దకే వైద్యం అదే జగన్ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

మందులను ఉచితంగా అందజేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించి ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో విలేజ్ క్లినిక్ రూపొందించారని ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రియమ్మ విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జడ్పిటిసి ప్రతినిధి చింతు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవికుమార్, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, జెసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, సర్పంచ్ కొంక్యాన నర్సిహామూర్తి, ఎంపీటీసీ విశ్వనాథం, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాల్, నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరము చెన్నాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు రూపకర్త అయిన జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్టానికి అవసరమని ప్రజలందరూ గుర్తెరిగి జగనన్నకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నరసన్నపేటమండల, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

## బీసీలు రాజ్యాధికారం సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవ్వలేదు కానీ టీడీపీ హయాంలో బీసీ నాయకుడు ఎర్రన్నాయుడు మాత్రం కేంద్ర మంత్రి అయ్యారని గుర్తు చేశారు. భట్రాజ్ సంగం ప్రెసిడెంట్ అనసూయ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చైర్మన్, డైరెక్టర్లు ఇచ్చారని, ఇవి దేనికి పనికి రావడం లేదన్నారు. మేదర కులం నేత పి. అప్పారావు మాట్లాడుతూ బీసీ ఏ లో ఉన్న మేదర్లు ఇబ్బందులు పడుతున్నారని పోటీతత్వం ఎదుర్కొనలేక పోతున్నామన్నారు. సిపిఐ నేత పైడిరాజు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ఏపీ లో 95 బీసీ కులాలు ఉండేవని, ప్రస్తుతం 140 బీసీ కులాలు ఉన్నాయన్నారు. రమేష్ కి రాజ్యసభ ఇస్తే టీడీపీకి మనుగడ ఉండదు. అవినీతి గల వారు టీడీపీ లో ఉన్నారు. ఏయు ఎంప్లాయిస్ నేత పి. శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు మేలు జరిగేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలి. ఎమ్మెల్యే, సర్పంచ్ ఇస్తే మనుగడ ఉంటుంది. రెండెకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తే ఆ ప్రభుత్వం 20 ఏళ్ళు అధికారంలో ఉంటుంది. బీసీలకు మేలు జరగని ఈ ప్రభుత్వాన్ని కదిలించాలి. నాయి బ్రాహ్మణుల నేత శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కుల సంఘాల అభిప్రాయాలు తీసుకుంటున్నాయి కానీవాటిని అమలు చేయడం లేదన్నారు. తమకు రాజకీయ ప్రాధాన్యత లేదని, అలాగే ఏ పార్టీ గుర్తించడం లేదన్నారు. మత్స్యకార సంఘం నేత వలిశెట్టి తాతాజీ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో చంద్రబాబు హయాంలో మత్స్యకారులకు ఆయిల్, బోట్లకు ఋణ మాఫీ జరిగిందన్నారు. బీసీ సెల్ రాష్ట్ర నేత గురుమూర్తి, గవర జాతి నాయకులు మళ్ల వెంకటరావు మాట్లాడుతూ మాలో ఎమ్మెల్యే, ఎంపీలు ఉన్నారు. బీసీ డి నుంచి బీసీ ఏ కి మార్చాలి. ఎన్టీఆర్ బీసీలకు పెద్ద పీట వేశారు. ఆదరణ ద్వారా పనిముట్లు ఇచ్చారని చెప్పారు. యాదవ సంఘం రమణ, విశ్వబ్రాహ్మణ సంఘం నేత శివ కోటి, నగరాల నేత అప్పలరాజు తదితరులు మాట్లాడారు.

## రోలర్ స్కేటింగ్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని పథకాలు తెచ్చామనికోచ్ కాశి, సెలక్టర్ రాంబాబులు రోలర్ స్కేటింగ్ లో అనుభవం లేనివారికి మెడికల్ , ఇంజినీరింగ్ సీట్లకోసం ఆడినట్లు చూపిస్తూ వారి దగ్గర నుంచి భారీగా దండుకున్నారని వారు ఆరోపించారు.కష్టపడి నిత్యం స్కేటింగ్ ఆడి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ బ్రాంజ్ , సిల్వర్ మెడల్స్ సాధించామన్నారు.కష్టపడి రాష్టం, దేశం కోసం ఆడి స్కేటింగ్ పథకాలు సాధిస్తేకోచ్ కాశి, సెలక్టర్ రాంబాబులు మానసికక్షోబకు గురిచేస్తున్నారనీ తమ ఆవేదన్ని వ్యక్తం చేశారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చైర్మన్ బైరెడ్డి సిద్ధారెడ్డి సమగ్ర విచారణ జరిపి కోచ్ ,సెలక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.రోలర్ స్కేటింగ్ స్టీల్ ప్లాంట్ రింగ్ లో అవినీతికి పాల్పడుతున్న ఇరువురిపై కఠిన చర్యలు తీసుకొని స్కేటర్స్ న్యాయం చేయాలని వారు కోరారు. ఇంత భారీ అవినీతి జరుగుతున్న ఇటు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం , స్పోర్ట్స్ అథారిటీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## నిందితులు కఠినంగా శిక్షింపబడాలి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి,ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టాలని, చోరీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రహదారి భద్రతపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. డిసెంబరు 9న నిర్వహించే లోక్ అదాలత్ లో ఎక్కువ ఐపిసి కేసులు డిస్పోజ్ అయ్యే విధంగా చర్యలుచేపట్టాలని, అధికారులను ఆదేశించారు. వివిధ కోర్టుల నుండి జారీ అయ్యే నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్‌చేసేందుకు ప్రత్యేక టీమ్ను ఏర్పాటు చేయాలన్నారు. 10 లీటర్ల ఐ.ఎం.ఎఫ్.ఎల్. కన్నా తక్కువగా పట్టుబడిన ఎక్సైజ్‌కేసుల్లో నిందితులతో చలానాలు కట్టించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసేందుకుసంబంధిత దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక దిశా నిర్దేశం చేసారు ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీవిజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్లో నమోదై, చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న నాన్ బెయిల బుల్ వారెంటును ఎగ్జిక్యూట్ చేసిన 1వ పట్టణ ఎస్ఐ ఆర్. గోపాలరావు, జాతీయ లోక్ అదాలతో ఎక్కువ కేసులను డిస్పోజ్ అయ్యే విధంగా సమర్ధవంతంగా పనిచేసిన 1వ పట్టన కానిస్టేబుల్ బి.మోహనరావు, విజయనగరం రూరల్ పోలీసుస్టేషను చోరీ కేసును ఛేధించుటలో సమర్ధవంతంగా పని చేసిన విజయనగరం రూరల్ ఎస్ఐ బి. గణేస్, కానిస్టేబుళ్ళుబి.గౌరీ శంకర్, బి. రామకృష్ణ, కె. రామమోహన్, ఆసుపత్రుల నుండి పెండింగులో ఉన్న సర్టిఫికెట్స్ను సకాలం లోతీసుకొని వచ్చుటలో సమర్ధవంతంగా పని చేసిన డెంకాడ కానిస్టేబులు జి. రామరాజు, పోక్సో కేసుల్లో నిందుతులకు శిక్ష పడే విధంగా సాక్షులను కోర్టులో హాజరుపర్చిన బొబ్బిలి హెడ్ కానిస్టేబుల్ సి. హెచ్. స్వామి నాయుడు, దొంగతనంకేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేయుటలో సమర్ధవంతంగా పనిచేసిన రామభద్రపురం హెచ్సి వి.ఎల్.వి.నారాయణ,దిశా యాప్ను ఎక్కువ డౌన్లోడింగు మరియు రిజిస్ట్రేషను చేయించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టిన బాడంగిమహిళా కానిస్టేబుల్ బి. తులసి, శ్రీ పైడితల్లమ్మ పండగ సందర్భంగా ట్రాఫిక్ రెగ్యులేషన్ విధులను సమర్ధవంతంగానిర్వర్తించిన విజయనగరం ట్రాఫిక్ ఎస్.ఐలు వి. లోవరాజు, కె.వి.వి.ప్రసాద్, హెచ్సి ఎ.వి. రమణ, కానిస్టేబుళ్ళుఎస్.సింహాచలం, వై.అప్పారావు, వై. శంకరరావు, ఎటిఎం దొంగతనం కేసులో నిందుతుడిని పట్టుకొనుటలోసమర్ధవంతంగా పని చేసిన సిసిఎస్ ఎస్.ఐ బి. సాగర్బాబు, ఏఆర్ కానిస్టేబుల్ పి. కాళిదాసు, ఎన్ఫోర్స్‌మెంటుకేసుల్లో ముందస్తు సమాచారం సేకరించుటలో సమర్ధవంతంగా పనిచేసిన స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ షేక్ బి. జానీఅదే విధంగా ఏఆర్లో పిపిసి ఒ భాగంలో పని చేస్తూ, ఇటీవల నిర్వహించిన ఫైరింగ్ టెస్టులలో ప్రథమ, ద్వితీయస్థానాలు పొందిన హెచి వి.శ్రీనివాసరావు, కె.వి. రమణ, డి. రాము, బి. శంకర్, బి. ఎ. రాజుల ను జిల్లా ఎస్పీ ఎం. దీపికఅభినందించి, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, సెబ్ అదనపు ఎస్పీ ఎస్. వెంకటరావు, విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీధర్, చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, ఏఆర్ డిఎస్పీయూనివర్స్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, డిసిఆర్బి సిఐ జె. మురళి, ఎస్బి సిఐలు కే.కే. వి. విజయనాథ్,ఈ. నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, 2వ పట్టణ సిఐ విజయ ఆనంద్, ఎస్.కోట సిఐ బాలసూర్యారావు,కొత్తవలస సిఐ చంద్రశేఖర్, రాజాం సిఐ రవికుమార్, రాజాం రూరల్ సిఐ ఎస్. శ్రీనివాస్, చీపురుపల్లి సిఐహెచ్.ఉపేంద్ర, గజపతినగరం సిఐ ఎల్.అప్పల నాయుడు, సిసిఎస్ ఎం. బుచ్చిరాజు, బొబ్బిలి సిఐ నాగేశ్వరావు, బొబ్బిలిరూరల్ సిఐ ఎస్. తిరుమల రావు, భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు, కంట్రోల్ రూం సిఐ రాజశేఖర్, వివిధ పోలీసుస్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైజాగ్ మీకు ఏం అన్యాయం చేసింది?

(మొదటి పేజీ తరువాయి)

సూటిగా నిలదీశారు. సీఎం ఎక్కడి నుంచైనా పరిపాలించవచ్చు...ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించడం సరి కాదు..విశాఖపట్నం ఎంతో శక్తివంతమైన నగరం... నగరానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది..ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వల్ల ఇక్కడ ఎంతో పురోగతి జరుగుతుందని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. పొలిటికల్ టూరిస్టులుగా చంద్రబాబు.. ఆయన పుత్రులు...ప్రభుత్వ నిర్ణయాన్ని అదే పనిగా తప్పుపడుతున్నారని ఆరోపించారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రజలు హర్షిస్తున్నారని, ఇకనైనా చంద్రబాబు వాస్తవాలు గుర్తించాలన్నారు.

**ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే...!**

విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపునకు సంబంధించి నిన్న ప్రభుత్వం జీఓ జారీ చేసింది. శాఖలకు నగరంలో భవనాల కేటాయింపును అందులో వివరించారు. దీనిపై ఉత్తరాంధ్ర బిడ్డగా, ఈ ప్రాంత ప్రజలందరి తరపున సీఎం వైయస్ జగన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అయితే దీనిపై ఎల్లో మీడియా మాత్రం నిన్నటి నుంచి విషం కక్కుతోంది. ఉత్తరాంధ్ర అసలు ఈ రాష్ట్రంలో లేనట్లు, ఈ ప్రాంతంపై అక్కసు వెళ్లగక్కుతోంది.రాష్ట్రానికి పొలిటికల్ టూరిస్టుగా వచ్చి పోతున్న చంద్రబాబు కానీ, ఆయన కుమారుడు కానీ, దత్తపుత్రుడు కానీ.. టీడీపీ అనుకూల మీడియా కానీ.. అందరూ ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలు ఎలా తరలిస్తారని బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంపై కోపం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు తప్ప, ఈ నాలుగున్నర ఏళ్లలో ఏనాడైనా 50 రోజులు రాష్ట్రంలో వీరంతా ఉన్నారా అని ప్రశ్నించారు.

**అదే కదా మీ భయం?:**

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కానీ, ఓడిపోయిన తర్వాత కూడా ఇక్కడ కేవలం గెస్టుగానే ఉన్నారు తప్ప, ఏనాడూ ఈ ప్రాంతాన్ని ఓన్ చేసుకోలేదు. ఆయన సొంత ఇల్లు కూడా హైదరాబాద్‌లోనే ఉంది. ఓడిపోయిన తర్వాత మొత్తం ఆయన అక్కడే ఉంటున్నారు.అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబు కానీ, ఆయన అనుకూల మీడియా కానీ ఒప్పుకోవడం లేదు. కేవలం గ్రాఫిక్స్‌లో చూపిన అమరావతి నుంచే పరిపాలన సాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు

ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు తరలిస్తే, అమరావతిలో తమ భూములకు విలువ పడిపోతుందని చంద్రబాబు భయం. ఆందోళన. తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టపోతామని భయం. అదే వారిలో బాధ. అదే కనిపిస్తోంఇక్కడి వారు మిమ్మల్ని క్షమించరుప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందని కానీ, బాగా వెనకబడి ఉన్న ఉత్తరాంధ్ర కూడా బాగుపడుతుందని కానీ, శక్తివంతమైన నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కనీస ఆలోచన చేయడం లేదు. ఇది బాధాకరం.విశాఖ పేరు ఎత్తినా, అక్కడి నుంచి పరిపాలన చేస్తామని చెప్పినా సరే.. ఈ ప్రాంతంపై చంద్రబాబు, ఆయన కుమారుడు ఈ ప్రాంతంపై విషం కక్కుతున్నారు. చివరకు ఇదే ప్రాంతానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టడం సరికాదు. దీన్ని ఇక్కడి ప్రజలు క్షమించరుసీఎంగారి నిర్ణయం ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. అయినా వారు వ్యతిరేకించడం ఏ మాత్రం సరికాదు. నిజానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడి ప్రజలంతా ఆమోదిస్తున్నారు. అయినా ఇక్కడ విశాఖలో కార్యాలయాలు ఎలా పెడతారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తోం అవి ప్రభుత్వ భవనాలు. తప్పేమిటి?:నగరంలోని మిలేనియం టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కేటాయిస్తే, అక్కడ ఐటీ పరిశ్రమలు రావని రాయడం దారుణం. అది 2 లక్షల చదరపు అడుగుల్లో కట్టిన భవనం. అది ప్రభుత్వానిది. అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు పెడితే తప్పేమిటి. మరోవైపు నిన్నటి వరకు తెలంగాణలో ఇక్కడి వారిని, రాష్ట్రాన్ని తిట్టిన వ్యక్తి, ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తున్నాడో తెలియదు. ఏదేమైనా సీఎం రాష్ట్రంలోని మత్స్యకారులను పూర్తి భరోసా ఇచ్చారు. వారిని ఆదుకున్నారు. వారికి మనోధైర్యం ఇచ్చారు. ఇందుకు సీఎంగారికి మరోసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలను తెలపండి

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ కె వి ఎల్ ఎన్ మూర్తి, పౌరసరఫరాల డి ఎం పి. జయంతి, లీగల్ మెట్రోలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బి. రామచంద్రయ్య, డీఈవో వెంకట లక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి కే.అనంతలక్ష్మి, సభ్యులు జడ్పిటిసిలు కాకర దేవి, ఎస్వీ గిరిబాబు, జర్నలిస్టులు జి.కాంతారావు, సిహెచ్.బి. ఎల్.స్వామి, పి.ఎస్.టి పట్నాయక్, బి.సన్యాసిరావు, శ్రీధరాల సోమరాజు, జెట్టి శ్రీను, ఆర్.సత్యనారాయణ, ఆర్. రాంబాబు, జి.సన్యాసిరావు, బుద్ధ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 26న 'రన్ ఫర్ అంబేద్కర్'



విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్: రాజ్యాంగం అనేది అన్ని మతాలవారికి పవిత్ర గ్రంథం అని భీమసేన ఎం. రవి సిద్ధార్థ అన్నారు. అంబేద్కర్ భవన్లో శుక్రవారం మీడియా సమావేశంలో 9వ రన్ ఫర్ అంబేద్కర్ టీ షర్ట్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడది నవంబర్ 26వ తేదీన ఉదయం 6 గంటలకు విశాఖ బీచ్ రోడ్ లో రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నేటికి ఎనిమిదేళ్లు పూర్తయ్యాయి అన్నారు.రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమం టీ షర్టును మాజీ ఐఆర్ఎస్ ఎన్. జంగాలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. రాజ్యాంగం ప్రజలందరకు సమానత్వాన్ని హక్కులు చట్టాన్ని కల్పించిందని అన్నారు. రాజ్యాంగం పట్ల ప్రజలందరూ అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కరీయాలతో పాటు విశాఖ నగర్ వాసులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బీచ్ క్లీనింగ్ యంత్రాలతో సముద్ర ప్రాంతాన్ని మరింత పరిశుభ్రపరచండి

### జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్: బీచ్ క్లీనింగ్ యంత్రాలతో విశాఖ సముద్ర తీర ప్రాంతాన్ని మరింత పరిశుభ్రపరచాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బీచ్ రోడ్డులోని బీచ్ క్లీనింగ్ యంత్రాలను బీచ్ లోకి దిగే ప్రాంతాలైన ఆర్కే బీచ్, కోకో హెరినా-1, తెన్నేటి పార్కు, వైయస్సార్ వ్యూ పాయింట్, సాగర్ నగర్, రుషికొండ, భీమిలి ప్రాంతాలను బీచ్ క్లీనింగ్ మెషిన్ సరఫరా చేసిన ఫామ్ టెక్ ప్రతినిధులతో, జివిఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బీచ్ క్లీనింగ్ లో భాగంగా క్లీనింగ్ యంత్రాలు బీచ్ లోకి దిగే మార్గాలను పరిశీలించామని తెలిపారు. బీచ్ క్లీనింగ్ యంత్రాలు పనితీరు, పనివేళలను ఫామ్ టెక్ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకుని, విహారయాత్రికులు, పర్యాటకులు అధికంగా బీచ్ లను సందర్శిస్తున్నందున బీచ్ లో వ్యర్థాలు లేకుండా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం క్లీనింగ్ యంత్రాలతో పరిశుభ్రపరిచి సముద్ర ప్రదేశాలను అందంగా తీర్చిదిద్దాలని కమిషనర్ పలు సూచనలు చేశారు. పాండురంగపురం కోకో హెరినా-1 ఎదురుగా యూజిడీ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి ఎక్కువగా దుర్వాసన వస్తుందని, అలాగే కోకో హీరీనా-1, సాగర్ నగర్, పలు బీచ్ ప్రాంతాలలో కాలువల ద్వారా పారే మురుగునీరును అరికట్టేలా చర్యలు చేపడుతూ పూర్తి బాధ్యతలను తీసుకోవాలని పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్ రవి ని , యూజిడీ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలో సువాసన వెదజల్లే అరోమా మొక్కలను నాటించాలని డిడిహెచ్ దామోదరావును ఆదేశించారు. సాగర్ నగర్ కోకో హెరీనా-



7 వద్ద కంటైనర్ టాయిలెట్లను వినియోగంలోనికి తీసుకురావాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను ఆదేశించారు. తెన్నేటి పార్క్, వైయస్సార్ వ్యూ పాయింట్ సముద్ర తీరం వద్ద వ్యర్థాలు అధికంగా ఉండడానికి గమనించి ప్రతిరోజు వ్యర్థాలు లేకుండా శుభ్రపరచే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి ని ఆదేశించారు. వైయస్సార్ వ్యూ పాయింట్ వద్ద ఫుట్పాత్ పనులు త్వరతగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భీమిలి సీతారామరాజు పార్కు జంక్షన్ లో నున్న పార్క్ కు మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది వాటర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు ను ఆదేశించారు. ఈ పర్యటనలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సత్యనారాయణ రాజు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రి, జోనల్ కమిషనర్లు రాము, కనకమహాలక్ష్మి, విజయలక్ష్మి, పామ్ టెక్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణ భాదితులకు న్యాయం చేస్తాం

విశాఖపట్నం, నవంబర్ 23, మేజర్‌న్యూస్:జివిఎంసి పరిధిలో గల సింహాచలంతొలి పావంచ నుండి అడివివరము జంక్షన్ వరకు బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు, భవనాలు కోల్పోయిన నిర్వాసితులందరికి నష్టపరిహారాన్ని అందించి న్యాయం చేస్తామని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం అయన భీమిలి నియోజక వర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జివిఎంసి టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణ భాదితులతో కలసి వాసుదేవ కళ్యాణ మండపం నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోడ్డు విస్తరణ లో స్తలాలు కోల్పోయిన వారందరికి నష్ట పరిహార విషయం లో ఆందోళన చెందొద్దని, భాదితుల సమస్యల మేరకు న్యాయం చేస్తామని, సగం ఇల్లు కోల్పోయి, మిగిలిన స్తలంలో ఇల్లు నిర్మించుకొనేందుకు జివిఎంసి కమీషనర్ అనుమతినిస్తారని అన్నారు. పూర్తిగా ఇల్లు కోల్పోయిన సుమారు 70 మందికి 1 సెంట్ స్తలం చొప్పున ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని, ఖాళీ స్తలలకు టిడిఆర్ లు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి గారు భాదితులందరికి సమన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం పలువురు భాదితులు మాట్లాడుతూ గోశాల నుండి అడవివరం వరకు రెండు వైపులా ఒకే మార్కెట్ విలువను నిర్ణయించాలని, కొంతమందికి పూర్తిగా వ్యాపారానికి సంబంధించిన ఆస్తులు పోయాయని వారికి ఉపాది కల్పించే మార్గాలను చూపాలని, నష్ట పరిహార చెక్కులు అందరికి వచ్చేలా చూడాలని శాసనసభ్యులను, కమీషనర్ ను కోరారు. భాదితుల సమస్యలను సానుకూలంగా విని సామరస్యపూరితంగా పరిష్కరించి అందరికి సమన్యాయం చేసేలా అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కమీషనర్ ని శాసనసభ్యులు కోరారు.అనంతరం కమీషనర్ స్పందిస్తూ ఈ బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణ లో ఆస్తులు కోల్పోయిన భాదితులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని, ఆందోళన చెందవద్దని, అందరికి సమన్యాయం జరుగుతుందని అనాన్నరు. ఈ రోడ్డు విస్తరణ విశాఖ నగర అభివృద్ధి కార్యక్రమంలో భాగామేనని, కొంత మంది ఆస్తులు కోల్పోయినా లక్షల మంది దైవ మార్గానికి చేరే ప్రయాణికులకు సౌకర్యం కలుగుతుందని ప్రతి ఒక్కరు భావించాలని నిర్వాసితులను కోరారు. నిర్వాసితులందరికీ సమన్యాయం చేసేలా ఇప్పటికే ప్రత్యేక హెల్ప్ డిస్క్ ని ఏర్పాటు చేయడమయిందని, చాలా మందికి ఇప్పటికే స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ను కూడా ఇవ్వడం జరుగుచున్నదని, ఆస్తులు కోల్పోయిన నిర్వాసితులు హెల్ప్ డిస్క్ నందు పూర్తి సమాచారం తో కూడిన దస్తావేజులను సమర్పించినట్లయితేన్నారు. టౌన్ ప్లానింగ్ కమిటీ ఆమోదం మేరకు ఈ హెల్ప్ డిస్క్ నందు అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ సుపర్వైజర్ అనంతరం 98వ వార్డ్ కార్పోరేటర్ పిసిని వరహలక్ష్మి నరసింహం మాట్లాడుతూ నిర్వాసితులు 270 మంది స్తలాలు కోల్పోయారని, వారికి స్ట్రక్చరల్ కాంపెన్సేషన్, టిడిఆర్ లను డిసెంబర్ 1వ తేదీ నాటికి తప్పకుండ ఇవ్వాలని, భాదితులను అందరిని ఆదుకోవాలని శాసన సభ్యులను కమీషనర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుధాకర్, రమణ మూర్తి, డిసిపి పద్మజ, ఎసిపి వెంకటేశ్వరరావు, చినగదిలి ఎం.ఆర్.ఒ. ఎస్.రమణయ్య, పలువురు భాదితులు పాల్గొన్నారు.

## జగ్గన్నపేటలో భక్తి శ్రద్ధలతో ఏకాదశి దీపారాధన



**అచ్యుతాపురం, నవంబర్ 24, మేజర్‌న్యూస్:**.కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా గురువారం ఉదయం 6 గంటల నుండి శుక్రవారం ఉదయం 6 గంటల వరకుహరి ఓం నమః శివాయ ఓం నమో నారాయణాయ "లిఅనే మంత్రాన్ని ఏకధాటిగా 24 గంటలు భక్తి శ్రద్ధలతో పఠించారు."సమరసతా సేవా ఫౌండేషన్"సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున పాలకడలిలో యోగనిద్రకు ఉపక్రమించిన శ్రీమహావిష్ణువు కార్తిక ఏకాదశి రోజునే మేల్కొంటాడని పురాణ కథనం.కార్తికశుద్ధ ఏకాదశికి ఉత్థాన ఏకాదశి అని పేరు కూడా ఉన్నదితొలి ఏకాదశి రోజున శయనించిన శ్రీమహావిష్ణువు ఈ ఏకాదశి రోజునే యోగనిద్ర నుంచి మేల్కొనే రోజు కాబట్టి ఇది ఉత్థాన ఏకాదశి అయ్యింది.ఈ కార్తీక శుద్ధ ఏకాదశి మహత్యం గురించి బ్రహ్మదేవుడు నారదుని తో సంబాషనలిస్కందపురాణంలో కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఆడారి శ్రీనాద్ ,గ్రామ సర్పంచ్ దొడ్డి కృష్ణ,బుజ్జి భాస్కరరావు, గోవింద, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయ పామాయిల్ సంఘం సర్వసభ్య సమావేశం



**నాతవరం,నవంబర్ 24, మేజర్ న్యూస్ :** మండలంలో శ్రీ అభయాంజనేయ పామాయిల్ సంఘం ఏర్పడి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా అభయాంజనేయ సంఘం ప్రెసిడెంట్ అప్పన రామకృష్ణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు, పామాయిల్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ పామాయిల్ సంఘంలో ఉన్నటువంటి సభ్యులందరికీ సిల్వర్ బేషలను ఇస్తున్నామని అన్నారు. అలాగే పామాయిల్ ధర 22,000 నుండి 11,000 రూ,లకు తగ్గిపోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . చమ్మ చింత చుట్టుపక్కల గ్రామాలకు కోతులు బెడిద ఎక్కువగా ఉందని, కోతుల భాదను తగ్గించే మార్గాలు కూడా ప్రభుత్వం వారు చూపించాలని కోరారు. కార్యక్రమంలో చమ్మ చింత ఉప సర్పంచ్ దివాణం, అప్పన సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు

## పరుచూరి ఆధ్వర్యంలో జనసేనలోకి భారీ చేరికలు



అనకాపల్లి రూరల్, నవంబర్ 24, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం పరిధిలోని అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో వైసీపీ నాయకుడు బొండా లక్ష్మీనారాయణ తన అనుచరులు అధిక సంఖ్యలో గ్రామ మహిళలతో కలిసి జనసేన పార్టీలోకి చేరారు. వీరికి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భాస్కరరావు ప్రసంగిస్తూ శంకరం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ చేరడం వలన మండలంలోని పార్టీకి మరింత బలం చేకూరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# లారీని ఢీ కొన్న బస్సు

### ఒకరు మృతి- నలుగురికి గాయాలు

పరవాడ, నవంబర్ 24 ,మేజర్ న్యూస్:రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా నలుగురుకు గాయాలయ్యాయి .ఈ సంఘటన శుక్రవారం ఉదయం లంకెలపాలెం పరవాడ రోడ్డులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంపై బస్సులో ప్రయాణిస్తున్న ఒక ఫార్మా పరిశ్రమకు చెందిన కార్మికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయంలారస్ ఫార్మా పరిశ్రమలో ఏ షిఫ్ట్ కొరకు ఉద్యోగులను తీసుకొస్తున్న కంఫర్ట్ ట్రావెల్స్ చెందిన బస్సు రోడ్డు పక్కన రిపేర్ తో ఆగిన బొగ్గులోడుతో ఉన్న లారిని వెనక నుండి బస్ ఢీకొందనీ తెలిపారు .ఈ ప్రమాదంలో ఫార్మా పరిశ్రమ ఉద్యోగి ఏస్ నాగ వెంకటేష్ (30)మృతిచెందగా నలుగురు కార్మికులు గాయపడ్డారు. గాయపడిన కార్మికులు కే శివ గంగాధర్, జి వెంకట్రావు, ఎం చెన్నారావు, కే గణపతి లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అంటూ సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ ట్రావెల్ యాజమాన్యాలను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పరవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## లంకెలపాలెం 144 బీలో రియాల్టర్ అనుమతులు రద్దు చేయాలి

### -కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్



పరవాడ, నవంబర్ 24, మేజర్ న్యూస్:జీవీఎంసీ పరిధిలోగల లంకెలపాలెం 144 పీలో భహుల అంతస్తుల నిర్మాణానికి ఒక రియాల్టర్ ఇచ్చిన అనుమతులపై పున పరిశీలన చేయాలంటూ అధికారులను కోరుతున్నానని జీవీఎంసీ కార్పొరేటర్ రౌ తు శ్రీనివాస్ అన్నారు .శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ లంకెలపాలెం 144 పి సర్వేనెంబర్ కొండవాలుప్రాంతమని ఈ ప్రాంతంలో గత ప్రభుత్వాలు ఇ ళ్ళ పట్టాలు ఇవ్వడంతో ఇప్పటికే అనేక మందికి బలహీన వర్గాలు చెందినవారు ఇల్లు నిర్మించుకుని ఉంటున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కొండవాలు ప్రాంతం కావడంతో భూగర్భ జలాలు లేకపోవడంతో ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .ఈ విషయం జీవీఎంసీ అధికారులకు కూడా తెలుసునని అంటూ వి ఎం ఆర్ డి ఏ ,జీవీఎంసీ అధికారులు కుమ్మక్కై ఒక రియాల్టర్ కు బహుళ అంతస్తుల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడంతో ఆ రియాక్టర్ ఇప్పటికే అక్కడ భూమి పూజ చేసి అంతస్థుల భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని అన్నారు.అయితే వీటిని మరోమారు అధికారులు పరిశీలించి ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు లేనందున అనుమతులు రద్దు చేయాలని తాను కోరుతున్నానని అన్నారు. ఇప్పటికే లంకెలపాలెం ప్రాంతంలో భూగర్భ జలాల సమస్య తీవ్రంగా ఉందని ఈ సమయంలో పేద ప్రజల ఇళ్ళకే నేటి సదుపాయం లేకపోతే బహుళ అంతస్తుల భవనాల నిర్మించడం జరిగితే అక్కడ వాడుక నీరుకి తీవ్ర ఇబ్బందులు అయ్యే అవకాశం ఉందని కావున రియాల్టికెట్ అనుమతులు ఇచ్చిన వాటిని పునః సమీక్షించాలని తాను కోరుతున్నానని అన్నారు

# ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అనకాపల్లి, నవంబర్ 24, మేజర్ న్యూస్:**అనకాపల్లి నర్సింగరావుపేట లోని ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, అనకాపల్లి రాజా ఆప్టికల్స్, కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షా శిబిరం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు సతీష్ (సంజుబాబు) ప్రారంభించారు. ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరంలో 230 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఎం.వి.ఆర్ ఆర్థిక సహాయంతో ఉచితంగా అందజేయడం జరిగింది. వీరిలో 43 మందినీ కంటి శుక్లాల ఆపరేషన్ కి గుర్తించి వారిని విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ తరలించారు.అనంతరం వీరికి కావలసిన వైద్య సదుపాయాలను అనకాపల్లి రాజా ఆప్టికల్స్ మరియు కంటి ఆసుపత్రిలో అందజేస్తారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ప్రజలకు ఎంతో అవసరమైన కళ్ళ పరీక్షలను ఉచితంగా చేస్తామని తెలియజేశారు. అనకాపల్లి జిల్లా అంతట ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా మా ఎంవీఆర్ ట్రస్ట్ ద్వారా అందజేస్తామని, అనంతరం కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం అయిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం మరియు రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అనకాపల్లి వారి సహాయంతో చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు, యువ నాయకులు సంజు బాబు టీము సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్.ఐ.వి ఎ.ఐ. డి.ఎస్ (ప్రేవేన్సెన్ అండ్ కంట్రోల్) చట్టం 2017. పై అవగాహన



**అచ్యుతాపురం, నవంబర్ 24, మేజర్‌న్యూస్:**.ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైట జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క్ ర్ స్కీమ్ ఆధ్వర్యంలో అచ్చుతాపురం మండలం మడుతూరు గ్రామం లో సచివాలయం నందు అడ్వకేసి మీటింగ్" నిర్వహించడం జరిగింది డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవింద్ రావు గారు ఈ సమావేశం లో మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కూడా హెచ్. ఐ.వి స్థితి ని తెలుసుకోవాలని,మన గ్రామాలలో ఉన్న హెచ్.ఐ. వి వ్యాధిగ్రస్థుల పట్ల వివిక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని హెచ్.ఐ.వి అండ్ ఎయిడ్స్ (ప్రేవేన్సెన్ అండ్ కంట్రోల్) చట్టం 2017 గురించి ఆవగాహన మరియు ప్రభుత్వ పథకాల్లో వారికి అవకాశాలు కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఐ. సీ. టి. సి, ఎ .ఆర్.టి. యెస్.టి.ఐ సెంటర్స్ సర్వీసెస్ గురించి తెలియజేయడం జరిగింది. ఏం. పి.టి.సి జువ్వల నాయుడు గారు సర్పంచ్ ఏం. సంజీవరావు గారు మాట్లాడుతూ లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేసుకొవాలి అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది.104 మెడికల్ ఆఫీసర్ జీ. విజయకుమార్ గారు హెచ్.ఇ. వి, టి. బి. సుఖ వ్యాధులు మరియు ఆరోగ్య సమస్యలు పై అవగాహన కల్పించడం జరిగింది.మహిళ పోలీస్ వెంకట లక్ష్మీ గారు దిశ యాప్ గురుంచి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వై. యెస్.అర్.యూత్ అధ్య క్షలు ఏం. శ్రీనువాసరావు పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరరావు సి.హెచ్. ఓ ఏం. వరలక్మి ఏ.ఎన్.ఎం. కె.వరలక్మి సచివాలయ సిబ్బంది వాలంటీర్స్, అంగన్వాడీ, టీచర్స్ లింక్ వర్కర్ సూపర్వైజర్ టి. చంద్రశేఖర్ లింక్ వర్కర్ బి. వి. వి.సత్యన్నారాయణ పాల్గొన్నారు

## మాదిగలకు ఎంపీ,ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావాలి



**పాయకరావుపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఎస్సీ నియోజకవర్గాల్లో మాదిగలకు ఎంపీ,ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావాలని ఇంటిలెక్చువల్ ఫోరమ్ ఫర్ మాదిగాస్ (ఇన్ఫార్మ్, ఇంటర్నేషనల్) సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మట్టా విద్యార్థి డిమాండ్ చేశారు. స్థానికులతో మాట్లాడుతూ సంస్థ పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇన్ఫార్మ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు గెడ్డం బాపిరాజు అధ్యక్షతన,ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న దశాబ్ద మహోత్సవమును విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా మాదిగల సామాజిక న్యాయ మహాసభ ను విజయవాడ కేంద్రంగా అనుములు గార్డెన్స్ నందు,విజయవాడ తాడిగడప లో ఉంటుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్ కులాల్లో అత్యధికంగా ఉన్న మాదిగలకు రాబోయే ఎలక్షన్ల లలో చట్టసభల్లో ఎంపీ,ఎమ్మెల్యే స్థానాల్లో సమాన అవకాశాలు ఇవ్వాలని కోరారు.మాదిగలు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాలలో పాయకరావుపేట కూడా ఒకటని 29 నియోజకవర్గాలలో ప్రతి రాజకీయ పార్టీ మాదిగలకు సమాన అవకాశాలను కేటాయిస్తేనే ఏ రాజకీయ పార్టీకైనా మనుగడ ఉంటుందని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి మా సంస్థలో పది సంవత్సరముల నుంచి మాతో పని చేస్తున్న డా.కటికల ప్రశాంత్ కుమార్ కు అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ పింగిలి విజయ్ కుమార్,మంతెన ప్రకాష్ పాల్గొన్నారు.

# నకిలీ ఎస్టీ ధ్రువపత్రాలపై నేతల వైఖరి ప్రకటించాలి

అరకులోయ, నవంబర్ 24, మేజర్ న్యూస్: నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాల జారీ సంఘటనపై గిరిజన ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకుల వైఖరి వెంటనే ప్రకటించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, పెదలబుడు, పద్మాపురం, సుంకరమెట్ట, చొంపి గ్రామ పంచాయితీలలో ఇప్పటివరకు జారీ చేసిన నకిలీ గిరిజన కుల ధ్రువపత్రాలను వెంటనే రద్దు చేయాలని, అధికారులను వశపరచుకొని నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన 30 గంటల నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారం ముగిసింది. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్, సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ జి. చిన్నబాబు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి వరభారికి. మహేశ్వర రావు ఆందోళనకారులకు నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింప చేశారు. సంబంధిత అధికారుల నుంచి ఆందోళనకారులకు ఎటువంటి హామీలు లభించకపోయినప్పటికీ ముందుగా నిర్ణయించిన ప్రకారం 30 గంటల పాటు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టి అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ నకిలీ ఎస్టీ సర్టిఫికేట్ల మంజూరు సంఘటనపై పలు పర్యాయాలు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, బైఠాయింపుల వంటి కార్యక్రమాలు చేపట్టి నిరసన వ్యక్తం చేసినప్పటికీగిరిజన ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు స్పందించకపోవడంలో ఆంతర్యమేమిటో స్పష్టం చేయాలన్నారు. ఆదివాసీ జాతి మనుగడకు గిరిజనేతరులు ముప్పు తెచ్చి పెడుతున్నప్పటికీ గిరిజన ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులకు చీమకుట్టినట్టుగా కూడా లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ గిరిజనులు గిరిజనులుగా



చలామణి అవుతున్న సంఘటనపై గిరిజన ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమన్నారు. సుంకరమెట్ట పంచాయతీ, బంగ్లావలస గ్రామంలో ఇటీవల వెలుగు చూసిన నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాల సంఘటనపై క్షేత్రస్థాయి సిబ్బందితో అధికారులు విచారణ జరిపించడం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు. నిరవధిక నిరాహార దీక్ష విజయవంతమైనప్పటికీ నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాల సంఘటనలపై గిరిజనులకు న్యాయం జరగని పక్షంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని పొద్దు. బాలదేవ్ హెచ్చరించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి వరభారికి. మహేశ్వర రావు మాట్లాడుతూ 30 గంటల పాటు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన గిరిజనులను అభినందించారు. గిరిజన చట్టాలు, హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేస్తే గెలుపు తమదే అవుతుందని ఆయన తెలిపారు. ముగింపు రోజు నిరవధిక నిరాహార దీక్షకుపెదలబుడు-2 ఎంపీటీసీ దురియా. ఆనంద్ కుమార్, సిపిఎం మండలశాఖ కార్యదర్శి కిండంగి. రామారావు, ఆదివాసీ సేన జిల్లా నాయకుడు రాజు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జి. బుజ్జిబాబు, జోషి, మగ్గన్న, హరి, జగన్నాథం, సింహాచలం, చిట్టిబాబు, బొంజు, అమర సాయి, అంజిరావు, శంకరరావు, చిన్నమ్మి, పుష్ప భవానీ, జానకి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి




దేవరాపల్లి, నవంబర్ 24, మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దేవరాపల్లి లో తాసిల్దార్ ఎం లక్ష్మి ఆధ్వర్యంలో నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులచే దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎం. లక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఆడ మగ తారతమ్యం లేకుండా ఓటు నమోదు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి ఫామ్ 16ను అందరికీ అందజేసి 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులను కొత్త ఓటర్లుగా నమోదు చేస్తున్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అతి ప్రాముఖ్యమైన హక్కును పొందాలని ఆమె తెలిపారు. జనవరి నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి, ఎంఈఓ బి పడాల్ దాస్, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు పట్ల హర్షం



దేవరాపల్లి, నవంబర్ 24 (మేజర్ న్యూస్) : రాష్ట్రంలో క్రైస్తవులకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడం పట్ల ప్రైమ్ మినిస్టర్ మైనార్టీస్ న్యూ 15 పాయింట్స్ ప్రోగ్రాం జిల్లా సభ్యులు డాక్టర్ టైటస్ గొర్లె హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్ లో డాక్టర్ బాలస్వామి రాష్ట్ర అడ్వైజర్ క్రిస్టియన్ అఫైర్స్ మైనార్టీ వెల్ఫేర్ డాక్టర్ బాలస్వామిని శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. క్రైస్తవులకు పాస్టర్స్ కు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గౌరవ వేతనం గురించి చర్చించారు. క్రైస్తవుల సమస్యలు, క్రైస్తవుల పరిస్థితుల గురించి వివరించారు.ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ అన్ని విషయాలు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. బాలస్వామిని కలిసిన వారిలో నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ కమ్యూనిటీ లీడర్ ఆఫ్ ది ఎంసీఏ మినీ స్టేట్ చింతాడు మోహన్ రావు, ఏపీ క్రిస్టియన్ సొసైటీ చైర్మన్ జేమ్స్,వి కే కుంపట్ల, బ్రదర్ డేవిడ్ తదితరులు ఉన్నారు.



## ప్రమాదాల పై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**పాయకరావుపేట నవంబర్ 24 మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణ పై పాయకరావుపేట ఎస్.ఐ జోగారావు,ఏ.ఎస్.ఐ గోవిందరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటోలు పరిమితికి మించి వేగంగా నడపరాదని, ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకో రాదని, స్కూల్ పిల్లల ఆటోలు జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఆటోలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని అలాగే ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేని యెడల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పైప్ లైన్ పనులు ఆపాలంటూ ఆందోళనకు దిగిన మత్స్యకారులు.



**పాయకరావుపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటనగరం,రాజానగరం గ్రామాల వద్ద ఉన్న సముద్రతీరంలో పైప్ లైన్ ఏర్పాటు చేసి కాకినాడ ఏపీఐఐసీ సెజ్ లోని పరిశ్రమల వ్యర్థాలను విడుదల చేయటం కొరకు చేపట్టిన పనులను ఆపాలంటూ వెంకటనగరం,రాజానగరం గ్రామ మత్స్యకారులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సముద్ర తీరం వద్ద కూర్చుని పైప్ లైన్ పనులు ఆపాలంటూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వెంకట నగరం గ్రామ సర్పంచ్ వంకా రమణ మాట్లాడుతూ మత్స్య సంపద లేక ఇప్పటికే మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడు ఈ పైప్ లైన్ వేస్తే సముద్ర జలాలు కలుషితమై మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాకినాడలో సముద్రం ఉన్న నేపథ్యంలో అక్కడ పైప్ లైన్ వేసుకోవాలని తమ గ్రామంలో పైప్ లైన్ వేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలో పైప్ లైన్ వెయ్యటాని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.తక్షణమే ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి పైపు లైన్ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. పైప్ లైన్ పనులు అడ్డుకోవడానికి ఎంతవరకు వెళ్లటానికన్నా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలతో బయప్రంతాలకు గురు అవుతున్న కార్మికులు




**అచ్యుతాపురం, నవంబర్ 24, మేజర్‌న్యూస్:**వరుస పరిశ్రమల బస్సు ప్రమాదాలతో భయభ్రాంతులకు గురవుతున్న ఫార్మా కార్మికులు, ఉద్యోగులు కు రక్షణ కల్పించాలి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చుతాపురంలో నిరసన తెలియజేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ నిన్న అచ్చుతాపురంలో బస్సు లారీ డీ కున్నాయి ఈరోజు ఏ షిఫ్ట్ కి గాజువాక నుండి అచ్చుతాపురం లారస్ కంపెనీకి వస్తున్న కంఫర్ట్ ట్రావెల్ బస్సు బొగ్గు లారీ ఢీకొన్న ఘటనలో ఉద్యోగి నాగ వెంకటేష్ మృతి చెందారు మరి కొంతమంది గాయాల పాలయ్యారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బస్సులు కండిషన్ నిరంతరం తనిఖీలు చేయాలని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇచ్చి నిన్న, ఈ రోజు గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించి వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కార్మికులు ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియూ అచ్చుతాపురం కన్వీనర్ కె .సోమునాయుడు కార్మికులు పూడి చందు, శివకోటి ,శివరాయ అప్పారావు, సూరంపూడి రమణ ,సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ లెక్కింపు

**68 రోజులకి 23,96,658 రూపాయల- 30 గ్రాముల బంగారం, కేజీ వెండి**



**అనకాపల్లి, నవంబర్ 24, మేజర్ న్యూస్:**అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం లో సెప్టెంబర్ 17 నుంచి ఈనెల 24 వరకు ( 68 రోజులకి ) హుండీ లెక్కింపు జరిగింది. నగదు రూపంలో 23,96,658 రూపాయలు, 30 గ్రాముల బంగారం, కేజీ 200 గ్రాముల వెండి వచ్చాయని దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, అనకాపల్లి జిల్లా దేవదాయ, ధర్మదాయ శాఖ ఇన్ స్పెక్టర్ ఎం. శ్రీధర్ తెలిపారు . ఈ హుండీ లెక్కింపు ఛైర్మన్ మురళీకృష్ణ, ఈఓ ప్రసాద్, ఇన్స్పెక్టర్ శ్రీధర్, ధర్మకర్తల పర్యవేక్షణ లో అమ్మవారి హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరి రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మళ్ళవరపు ఈశ్వర్రావు, అర్చకులు యానమండ్ర శ్రీనివాసరావు, దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఘనంగా ప్రారంభమైన స్వాభిమాన ఉత్సవాలు

## ఆదివాసీ గీతాలు, నృత్యాలతో హోరెత్తిన సాగర తీరం

(ఎన్.నాగేశ్వరరావు)

స్మార్ట్ సిటీ విశాఖపట్నంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలు గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాగర తీరంలో ఇసుక తిన్నులపై ఆహ్లాదకరమైన వాతారవణంలో గిరిజన ఉత్సవాలు మొదలయ్యాయి. ఈ వేడుకలను సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) ప్రాజెక్టు అధికారులు (పీఓ) వి. అభిషేక్ (పాడేరు), కల్పనా కుమారి (సీతంపేట), సూరజ్ (రంపచోడవరం), చైతన్య (చింతూరు) జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు మరియు గిరిజన సాంస్కృతి పరిశోధనా శిక్షణా సంస్థ (టిసీఆర్ అండ్ టీఎం) వైస్ చైర్మన్ జె.వి.మురళీ, కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఆర్. జయ సహా పలువురు అధికారులు తొలి రోజులు ఉత్సవాలకు హాజరయ్యారు. విశాఖపట్నం రుషికొండ సమీపంలో ఉన్న గిరిజన సంస్కృతి పరిశోధనా శిక్షణా సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ జి.చిన్నబాబు పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని సీతంపేట, పార్వతీపురం, పాడేరు, కోట రామచంద్రపురం, చింతూరు, రంప చోడవరం, శ్రీశైలం, నెల్లూరు ఈ ఎనిమిది ఐటిడిఎ ప్రాంతాల నుంచి సుమారు అయిదు వందల మంది ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులు, యువతీ యవకులు, సాంస్కృతిక కళాకారులు ఈ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. తొలి రోజు వేడుకల్లో ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు నగర వాసులను అబ్బురపరిచాయి. సీతంపేట సవర నృత్యం, అరకు దింసా నృత్యం ఆహుతులను కట్టిపడేశాయి. సాగర తీరానికి సేద తీరేందుకు వచ్చిన వేలాది మంది సందర్శకులు ఈ గిరిజన ఉత్సవాల వేదిక వద్ద పోటేత్తారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సీతంపేట అటవీ ప్రాంత ప్రత్యేక నృత్యం సవర. పంట చేతికి వచ్చిన సమయంలో, వివాహాలు, ఇతర సంతోషకరమైన సందర్భాలు, పూజాది వేడుకల్లో ఆదివాసీలు పాడుతూ నృత్యం చేస్తారు. ఈ నృత్యాన్ని సవర అని పిలుస్తారు. సీతంపేట గిరిజన సవర నృత్యానికి ఎంతో పేరుంది. భామిని మండలం పట్టిక చెల్లయ్య బృందం ప్రదర్శించిన సవర నృత్యం మొదటి రోజులు వేడుకల్లో ప్రత్యేక ఆకర్శణగా నిలిచింది. ఉత్తరాంధ్ర జిల్లాలు సహా, గుజరాత్, కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో ఈ బృందం ప్రదర్శనలు ఇచ్చింది.

రాష్ట్రంలోని ఎనిమిది ఐటిడిఎ ప్రాంతాల నుంచి కళాకారులు తమ కళలను ప్రదర్శించారు. సినిమా జానపద గీతాలకు చిన్నారులు వేసిన నృత్యాలు ఆహుతులను మరింత ఉత్సాహపరిచాయి. ఐటిడిఎ పార్వతీపురానికి చెందిన బాబూరావు, వెంకటేశ్వర్లు, భాస్కరరావు ఈ ముగ్గురు వాయిద్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ సాంస్కృతిక ఉత్సవాలను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు తిలకించి పరవశించిపోయారు. చక్కటి ప్రదర్శలు ఇచ్చే కళాకారులకు చివరి రోజులు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

భారత అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు, ముండా జాతికి చెందిన బిర్సా భగవాన్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ దినోత్సవ్‌ను నిర్వహిస్తోంది. 2021లో ఈ గౌరవ దినోత్సవను ప్రభుత్వం ప్రకటించింది. వరుసగా మూడవ ఏడాది దశ వ్యాప్తంగా ఆదివాసీల కోసం జన జాతీయ గౌరవ దినోత్సవ్ వేడుకలు బిర్సా ముండా జయంతి నాడు మొదలయ్యాయి. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో బెంగాల్ ప్రెసిడెన్సీ ప్రస్తుతం ఝార్ఖండ్ ఖుండి జిల్లా ఆటవిక ప్రాంతం నుంచి ఆంగ్లేయులపై పోరాటానికి ఉద్భవించిన గిరిజన పోరాట యోదుడు బిర్సా ముండా. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బిర్సా ముఖ్య భూమికి పోషించారు. ఆదివాసీల హక్కులు, భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారు. 1875 నవంబర్ 15వ తేదీ బిర్సా జన్మించారు. కేవలం 24 ఏళ్ల వయస్సులో అంటే 1900 జూన్ తొమ్మిదవ తేదీన ఆయన తుది శ్వాస విడిచారు. ఆ మహనీయున్ని స్మరించుకుంటూ ఆదివాసీల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు భారత ప్రభుత్వం బిర్సా జయంతిని జన జాతీయ గౌరవ దినోత్సవ్‌గా నిర్వహిస్తోంది. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను బాహ్య ప్రపంచానికి గౌరవ దినోత్సవ్ ద్వారా తెలియజేస్తోంది. ఈ ఏడాదికి సంబందించి బిర్సా భగవన్ జయంతి నవంబర్ 15వ తేదీన జన జాతీయ గౌరవ దినోత్సవ్ ప్రారంభమయ్యింది. ఈ ఉత్సవాలు భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26వ తేదీతో ముగుస్తాయి. జన జాతీయ గౌరవ దినోత్సవ్‌తో పాటు వికాస్ భారత్ సంకల్ప యాత్ర కూడా విజయవంతంగా జరుగుతోంది. ఈ యాత్రలో సామాన్య ప్రజలతో ఆదివాసీల ప్రత్యక్ష పరిచయం, వారితో అవగాహన పెంచడం, గ్రామాలలో పారిశుద్ధ్య సౌకరాలు, అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, పేదలకు గృహాలు, ఆహార భద్రత, పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్య సేవలు, స్వచ్ఛమైన తాగు నీరు అందించడం వంటి కనీసం అవసరాలు సంకల్ప యాత్రలో ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఉత్సవాల ప్రాంగంలో సంతలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ స్వచ్ఛమైన, నాణ్యమైన గిరిజన ఉత్పత్తులను పట్టణ వాసులకు అందిస్తున్నారు. అరకు కాఫీ, బొంగూ చికెన్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. రాష్ట్రంలోని వివిధ ఐటిడిఎ పరిధుల్లో లభ్యమవుతున్న స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులను కూడా సంతల్లో అందుబాటులో ఉంచారు. చల్లదనాన్ని ఇచ్చే నన్నారీ, ఆరోగ్యాన్ని ఇచ్చే అడవి తేనె సంతలో లభ్యమవుతున్నాయి. వెదురుతో చేసే ఉత్పత్తులు కూడా ఉన్నాయి. విశాఖ సాగర తీరంలో జరుగుతున్న గిరిజన స్వాభిమాన ఉత్సవం అటవీ సంపద, సంస్కృతిని నగరానికి తీసుకువచ్చినట్టు ఉంది. మాతృ భాష ఆధారిత బహుభాష విధానం ద్వారా ఆదివాసీలకు విద్యను అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ ఎన్.ఇ.జి. ఫైర్. ఈ సంస్థ స్టాల్ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గిరి పుత్రులు చదువుకునే విధంగా ప్రోత్సహిస్తున్న విధానాన్ని ఎన్.ఇ.జి. ఫైర్ సేవలను ప్రజలకు వివరిస్తున్నారు. గిరిజనులు మాట్లాడుకునే భాషలోనే తెలుగు నేర్పిస్తున్న తీరును వారు తెలియజేస్తున్నారు. కేంద్ర గిరిజనాభివృధి శాఖ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023ను విశాఖ నగరంలో ఎంతో ఘనంగా మొదలయ్యాయి. ఆదివాసీల గీతాలు, నృత్యాలతో సాహర తీరం హోరెత్తిపోయింది. అదే విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గిరిజన సంతలో ఎన్నో అటవీ ఉత్పత్తులను విక్రయానికి ఉంచారు. అరకు కాఫీ, బాంబూ చికెన్, నన్నారీ, తెనె, వెందురు వస్తువులు, నఖ చిత్రాలు, చేతి వస్తువులు ఇలా ఏజెన్సీలో లభ్యమయ్యి ఉత్పత్తులను నిర్వాహకులు అందుబాటులోకి ఉచ్చారు. నవంబర్ 26న ఉత్సవాలు ముగుస్తాయి.






## ఘనంగా సత్యసాయిబాబా 98 వ జయంతి వేడుకలు

### 200మంది పేదలకు దుప్పట్లు పంపిణీ.



పద్మనాభం,నవంబర్23, మేజర్‌న్యూస్ గ్రామంలో ఉన్న రచ్చబండ వద్ద గురువారం రాత్రి స్థానిక సత్యసాయి బాబా సేవా సంఘం ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 98వ జయంతి కార్యక్రమంను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలలో ఎక్కడా లేని విధంగా పద్మనాభంలో వైభవంగా జరిగిందని విశాఖ జిల్లా సత్యసాయి సేవా సంస్థ కోఆర్డినేటర్ రాఘవ కుమార్ అన్నారు. రాఘవకుమార్ ఆధ్యాత్మిక ప్రసంగం భక్తలను ఆకట్టుకుంది.ప్రతి ఒక్కరు భక్తిబావం కలిగి ఉన్నపుడే సమాజం సన్మార్గంలో నడుస్తుందని అన్నారు. అయితే ఈ ప్రసంగానికి ముందు పిల్లలు, సత్యసాయి సంఘ సభ్యులు ఆలపించిన భక్తిగీతాలు అందరినీ భక్తిబావంలో నిమగ్నం చేసాయి. అనంతరం కేక్ కట్ చేసారు. అలాగే సుమారు రెండు వందల మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. అలాగే భక్తులకు ఎంపీటీసీ లక్ష్మీనాయుడు దంపతులు అన్నదానం చేసారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎం.వి.రమణ, సన్యసిరావు, ఎర్రినాయుడు,పైడిరాజు, చంటిమస్టర్ , రంగాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

### బెస్ట్ పెర్ఫార్మింగ్ కాలేజీ గా తగరపువలస

## అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఎంపిక




తగరపువలస, నవంబర్,24 మేజర్‌న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ మరియు స్మార్ట్ ఇంటెర్న్జ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన లాంగ్ టర్మ్ వర్చ్యువల్ ఇంటెర్న్షిప్ ప్రోగ్రామ్ ను జవహర్ లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ లో నిర్వహించారు. ఈ ఇంటెర్న్షిప్ ప్రోగ్రామ్ కార్యక్రమానికి తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఇండియా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ గూగుల్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ క్యాంపస్ ఫెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. టాప్ 3 ప్రాజెక్ట్స్ అఫ్ ది లాంగ్ టర్మ్ వర్చ్యువల్ ఇంటెర్న్షిప్ ప్రోగ్రామ్ లో అవంతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులను ను ఎంపిక చేసారు. జాతీయ స్థాయిలో టాప్ 5 ( ఐదవ ) బెస్ట్ పెర్ఫార్మింగ్ కాలేజీ గా అవార్డును అవంతి కాలేజీ ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ గారికి అందచేశారు. అవంతి కళాశాల యాజమాన్యం, డైరెక్టర్ డా. చంద్రశేఖర్ గారు హర్షం వ్యక్తం చేసారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన శ్రీమతి ఎన్. సఖితశ్రీ, కోఆర్డినేటర్ గారిని మరియు ఆధ్యాపక బృందం ను ప్రశంసించారు.

## షిప్ యార్డులో జరిగిన ప్రమాదం సమగ్ర విచారణ జరపాలి



**విశాఖపట్నం నవంబర్24, మేజర్‌న్యూస్:** షిప్ యార్డులో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 60 బోట్లు, 30 కోట్ల రూపాయల మత్స్యసంపద అగ్నికి ఆహుతికి కావడం దిగ్భ్రాంతి కలిగించిందని ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన సమన్వయ కర్త లోకం మాధవి తెలిపారు.. అత్యంత సున్నితమైన షిప్ యార్డు ప్రాంతంలో భద్రతాచర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమని విమర్శించారు. ఈ ప్రమాదంలో నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలానికి చెందిన 11 బోట్లు కాలిపోవడంతో బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు.,బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని తగిన విధంగా వారికి పరిహారం అందించాలని, ఘటనపై దర్యాప్తు జరిపి కారణాలు వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని లోకం మాధవి పేర్కొన్నారు

## స్మశాన వాటికను రక్షించండి గ్రామ ప్రజలు ఆందోళన



భీమునిపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్ : భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయతీలో ప్రభుత్వ భూమి ఆక్రమణ యదేచ్ఛగా జరుగుతుంది సర్వే నెంబర్ 296/3లో ఎస్సీ కాలనీకి సంబంధించి 50 సంవత్సరాలు గా స్మశాన వాటిక దీనిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు,స్థానిక నాయకుల అండదండలతో ఆక్రమించుకోవడం జరిగిందని ఇప్పుడు దానిని అనుకుని ఉన్న ప్రైవేట్ భూమికి సంబంధించిన వ్యక్తులు స్మశాన వాటిక సంబంధించిన కొంత భూమిని ఆక్రమించుకొని అందులో ఉన్న ఇసుకను తరలిస్తున్నారు.దీనిపై ఎమ్మార్వో కి ఎస్సీ కాలనీ వాసులు బోని ఆది రాజు,రోవ్వ రాంబాబు,బోని గ్రామ పెద్ద పీడియా చేశారు,బోని నర్సింగరావు(గ్రామ పెద్ద)పిర్యాదు చేశారు.స్మశాన వాటిక కి రక్షణ లేనప్పుడు సామాన్య మానవుడి స్థలమునకు ఏవిధంగా రక్షణ ఉంటుందని వాపోతున్నారు. కబ్జాదారులపై వెంటనే చర్యతీసుకోమని లేనియాడాల ఎస్సీ కాలనీ వాసులు ధర్నా చేస్తామని తెలిపారు. దీనిపై ఆర్ ఐ వచ్చి తగు చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలు ప్రారంబించిన ఎంపి జీవీఎల్ నరసింహారావు




విశాఖపట్నం, నవంబర్ 12 మేజర్‌న్యూస్:విశాఖ పోర్టు స్టేడియంలో డబ్ల్యూ.కే.ఐ ఆద్వర్యంలో పందొమ్మిదవ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలు నేటి నుండి మూడు రోజులపాటు జరగనున్నాయి. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపి జీవీఎల్ నరసింహారావు జ్యోతి ప్రజ్వలన చేసి బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగ ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ ఇంతటి ప్రతిస్టాత్మక క్రీడా పోటీలకు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించడం సంతోషంగా వుందని అన్నారు. వివిద దేశాల నుండి వచ్చిన కరాటే క్రీడాకారులకు , రిఫరీలకు,జడ్జిలకు,కోచ్ లకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. సుందరమైన విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలను రెండవ సారి నిర్వహిస్తున్న సతీష్ కుమార్ చిగురుపాటిని అభినందించారు. కార్యక్రమంలో యూరప్ నుండి వచ్చిన ఆర్గనైజింగ్ కమిటీ వైస్ చైర్మన్ బేరీ విల్కిన్సన్ , కమిటీ డైరెక్టర్ కేకే రాజు,ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు,కమిటీ అధ్యక్షులు కాశీవిశ్వనాధ్,పేడాడ రమణికుమారి,సీనియర్ కోచ్ రాము పాల్గొన్నారు.

## ఎన్టిఆర్, ఏ ఎన్ ఆర్ ల ఆప్తుడు యార్లగడ్డ ఘనంగా యార్లగడ్డ 70వసంతాల వేడుకలు

### హాజరైన అతిరధ మహరధులు - సినీ హీరో నాగార్జున

విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్ న్యూస్ : సిరిపురం వాల్తేరు క్లబ్బులో సప్తతి ఒక లిప్తగా పేరిట పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ 70వ వసంతాల వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. విద్య, సినిమా, సాహిత్య, రాజకీయ రంగ ప్రముఖులు సమక్షంలో ఈ వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సినిమా హీరో అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ స్నేహ శీలి అని కొనియాడారు. ఆయన్ను తనకు తన తండ్రి పరిచయం చేశారు అన్నారు. ఆయన ఎన్ టి ఆర్, ఏ ఎన్ ఆర్ లకు ఎంతో ఆప్తుడు అని గుర్తు చేశారు. తాను సలహాలు అవసరం అయినప్పుడు యార్లగడ్డ కు ఫోన్ చేస్తుంటాను అన్నారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో అక్కినేని నాగేశ్వర రావు విగ్రహావిష్కరణ కు ఆయన అమెరికా నుంచి సైతం వచ్చారు అని సంతోషం వ్యక్తం చేశారు. మిజో రాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అందరివాడు అని కొనియాడారు. యార్ల గడ్డ మాట్లాడుతూ, తన ఉన్నతికి సహకరించిన పలువురు ప్రముఖులు కి ధన్యవాదాలు తెలిపారు. లోక్ నాయక్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ నల్లా బాబయ్య కు హీరో నాగార్జున చేతుల మీదుగా రూ.50 లక్షల విరాళం అందించారు. ఫౌండేషన్ ద్వారా ఏటా పలువురు ప్రముఖులు కి సాహిత్య , జీవన సాఫల్య పురస్కారం అందజేస్తున్నారు. యార్లగడ్డ సోదరీమణులు గ్రంథాలు ఆవిష్కరించారు. పలువురు ప్రముఖులు పంపిన పుట్టిన రోజు శుభాకాంక్షలు వీడియో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు కే.రాఘు వేంద్ర రావు, హీరో అఖిల్, నటుడు తనికెళ్ల భరణి, నటి రోజా రమణి మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపి లు విజయ సాయి రెడ్డి, కే.రామ్మోహన నాయుడు, కాంగ్రెస్ నేత కే.వి.పి.రామచంద్ర రావు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, టీడీపీ నేత బండారు సత్యనారాయణమూర్తి, వైసీపీ నేత దాడి వీరభద్ర రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.విష్ణు కుమార్ రాజు, ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి వి జీ డి ప్రసాద రెడ్డి, ఏయూ ప్రొఫెసర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

ఆనందపురం, నవంబర్ 24 మేజర్‌న్యూస్: ఆనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి, సూరిబాబుల మనమరాలు విద్య శ్రీ జన్మదిన వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ సందర్భంగా వారు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో గల విద్యార్థులకు పుస్తకాలు పెన్నలుతో పాటు స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయానికి ఫ్యాన్లు లైట్లు అందజేశారు. పొడుగు పాలెం గ్రామంలో గల అయ్యప్ప స్వాములు దీక్ష పీఠానికి మంచినీటి బోరు మోటారు వారి సొంత నిధులతో సమకూర్చి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్య శ్రీ తల్లిదండ్రులు చందక బాబి, భాగ్యశ్రీలు కూడా పాల్గొన్నారు.

## మధురవాడ వాంబే కాలనీలో అగ్ని ప్రమాదం నలుగురికి గాయాలుప



మధురవాడ మేజర్ న్యూస్ నవంబర్ 24: మధురవాడలో ఏడవ వార్డుల గల బాంబే కాలనీలో ఈరోజు ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది ఘటనలో ఓకే కుటుంబంలో నలుగురికి గాయాలయ్యాయి వివరాల్లోకి వెళితే బాంబే కాలనీ 27వ బ్లాకు ఫస్ట్ ఫ్లోర్ మూడు లో యామల బాలరాజు 60 తన కుటుంబంతో చిన్ని, పెద్ద కుమారుడు గిరి, చిన్న కుమారుడు కార్తీక్ లతో నివసిస్తున్నారు వృత్తిరీత్యా కార్పెంటర్ పని చేస్తున్నారు తండ్రి తో సహా ఇద్దరు పిల్లలు భవాని మాల వేసుకుని తెల్లవారుజామున లేచి స్నానాలు చేసి వంట చేసుకుంటూ గ్యాస్ స్టవ్ ను వెలిగించారు గ్యాస్ అయిపోయిందని ఒక సిలిండర్ నుంచి వేరొక సిలిండర్నకు రెగ్యులేటర్ అమర్చి వంట చేస్తుండగా అమర్చిన రెగ్యులేటర్ సరిగా అమర్చకపోవడంతో గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగాయి మంటలను అదుపు చేసే క్రమంలో కుటుంబ సభ్యులందరూ తల్లి తండ్రి ఇద్దరు పిల్లలు ఆ మంటల్లో చిక్కుకోవడంతో తీవ్ర గాయాల పాలయ్యారు ఇంతలో ఇరుగుపొరుగువారు సహకారంతో వాళ్లను బయటకు తీసుకుని వచ్చి 108కి ఫోన్ చేశారు స్థానిక సహకారంతో 108 వాహనంలో కేజీ హెచ్ కు తరలించారు ఇంతలో ఆలస్యంగా వచ్చిన అగ్నిమాపక వాహనం మంటలను అదుపు చేశారు గాయపడిన వారు కేజీ హెచ్ లో చికిత్స పొందుతున్నారు పీఎం పాలెం పోలీసు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,జగనన్నే



ఆనందపురం24 మేజర్ న్యూస్:భీమిలి శాసనసభ్యులు అవంతి ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన మరల జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సుమారు 1500 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చొప్పున సంక్షేమ పథకాలను అందించామని, 313 జగనన్న హౌసింగ్, అలాగే మండలంలో సుమారు 5000 మందికిపైగా ఇళ్ల పట్టాలు అందించామని నియోజకవర్గంలో మూడు లక్షల 50 వేల మంది ఓటర్లను గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా నేరుగా కలిసే అవకాశం లభించిందని గడప గడప ద్వారా 90 శాతం పథకాలను పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందించామని ఎమ్మెల్యే పదవి అంటే అధికారంకాదని సేవ గౌరవం కోసమే అని ,కరోనా లాంటి కష్ట కాలంలో కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా లబ్ధిదారులకు అందించి వాళ్ల కుటుంబాలకు వైకాపా ప్రభుత్వం బాసటగా నిలిచిందని శాసనసభ్యులు తెలిపారు, కోట్ల విలువ చేసే స్థలాలను జగనన్న కాలనీ ద్వారా కుల మత భేదం లేకుండా అందరికీ అందించామని మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేస్తే రాష్ట్రం బాగుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, ,ఎంపీడీవోఅడప లవ రాజు ,వైస్ఎంపీపీ పా%శీ%ద్రంకి శ్రీను, బోట్ట రామకృష్ణ, సర్పంచ్ చందక లక్ష్మీ సూరిబాబు, కోపరేటివ్ డైరెక్టర్ పా%శీ%ద్రకి అప్పారావు, షినగం పెద్ద రామారావు ,చిన్న రామారావు, చందక అప్పలస్వామి,,మహంతి శివాజీ లెంక రాంబాబురౌతు వెంకట్రావు, రౌతు. శ్రీను,వాలంటీర్లు గృహ సారధులు,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి

### ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం-జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్: జిల్లాలో కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా పెండింగ్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పెండింగ్ ఓటర్లు,18 ఏళ్ళు నిండిన ఓటర్ల గుర్తింపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫారం – 6,7,8 పెండింగ్ విషయంలో ప్రత్యేక దృష్టిని సారించినట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బంది పనిచేస్తున్నారని, రానున్న మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తిచేస్తామని తెలిపారు. వీటితో పాటు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేశామని, వీటిలో పెండింగ్ లేకుండా ఉండేందుకు చర్యలు మరింత వేగవంతం చేసినట్లు చెప్పారు. పెండింగ్ కళాశాలల్లో ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన అందరికీ ఎపిక్ కార్డులను పోస్టల్ ద్వారా పంపించామని చెప్పారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. మరో వారం రోజుల్లో అన్ని రకాల పెండింగ్ పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. 18,19సం.ల మధ్య వయసు గల యువత ఓటర్లుగా నమోదు చేసుకొనుటకు ఈ.ఆర్.ఓలు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో విశాఖ పట్టణం, భీమిలి రెవి న్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### - అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ నేతల పిలుపు



విశాఖపట్నం, నవంబర్ 12 మేజర్‌న్యూస్:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో 26 న జరిగే రాజ్యాంగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అధ్యక్షులు బొడ్డు కళ్యాణ్రావు ప్రధాన కార్యదర్శి జే వి ప్రభాకర్ పిలుపునిచ్చారు. రామా టాకీస్ అంబేద్కర్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్లలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాల వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు రూపంలో ప్రభుత్వాలు చట్టాలు చేసి చేసింది కానీ ప్రజల వద్దకు చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి నేతల చేతుల్లో విచ్ఛిన్నమవుతున్న రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అంబేద్కర్ విగ్రహం ఎల్ఐసి భవనం నుండి రామా టాకీస్ అంబేద్కర్ భవనం వరకు బైక్ ర్యాలీ అనంతరం ఉదయం 11 గంటలకు రాజ్యాంగం సమన్యాయంపై సదస్సు జరుగుతుందని వెల్లడించారు. అందరికీ సమాన హక్కులు కల్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన పవిత్ర గ్రంథం రాజ్యాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగ దినోత్సవ సదస్సుకు రాష్ట్రస్థాయి నాయకులు రాజ్యాంగ నిపుణులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో కోశాధికారి జి సత్యనారాయణ, గౌతం బాబు, కాంతా రావు తదితరులు పాల్గొన్నారు

### డిసెంబర్ 10 న విజయవాడ లో జరగనున్న ఔట్సోర్సింగ్

## ఉద్యోగుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



అనకాపల్లి, నవంబర్ 12 మేజర్‌న్యూస్:విజయవాడలో డిసెంబర్ 10 న జరుగనున్న రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ ను విజయవంతం చేయాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఛైర్మన్ కె.సుమన్, ఏపీజేఏసీ అమరావతి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లోవరాజు, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నాయకులు ఉప తాసిల్దార్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభకు సంబంధించి పోస్టర్స్ , కరపత్రాలు అనకాపల్లి తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళట్లో భాగంగా, అలాగే అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికకు మహాసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండి భారంగా నెట్టుకుని వస్తున్నారని తెలుపుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కారాన్ని ప్రభుత్వం త్వరలో చొరవ చూపాలన్నారు. రాష్ట్ర మహాసభను జయప్రదం చేసేందుకు అనకాపల్లి జిల్లా నుండి సుమారు వెయ్యి మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి పి. గురునాథ్, జిల్లా అధ్యక్షులు పీ. జగపతి బాబు, ప్రధాన కార్యదర్శి ఎమ్. శ్రీనివాసరావు, జిల్లా నాయకులు వీ. శ్రీనివాసరావు, పి .అజయ్ ,మల్లేష్ , హరికృష్ణ , అప్పారావు, సత్యవతి, చిట్టి బాబు, వివిధ శాఖలకు సంబంధించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

